పంట తెగుళ్లు, చీడ పీడ నియంత్రణ పద్ధతులు

1. మొక్కల పసరు పీల్చే కీటకాలు ఏ కుటుంబానికి చెందినవి?

జ. ఎఫిడ్ కుటుంబం

2. ఎఫిడ్ కుటుంబ కీటకాలకు కొన్ని ఉదాహరణలు?

జ. ఆకు పురుగులు, తెల్ల ఈగలు, పేలు

3. పసరు పీల్చే కీటకాల వల్ల వచ్చే వ్యాధులను ఏమంటారు?

జ. చీడ, పీడలు

4. మన దేశంలో చీనీ పంట ఎక్కువగా పండించే రాష్ట్రం?

జ. ఆంధ్రప్రదేశ్

5. చీని ఫలాల ద్వారా ఏ విటమిన్ లభిస్తుంది?

జ. సి-విటమిన్

6. చీనీ ఫలాల్లో వైరస్ వల్ల వచ్చే వ్యాధులు?

జ. ట్రిస్టిజి, మోసాయిక్, ఎల్లోకార్క్ వీన్

7. మొసాయిక్ అనే వైరస్ వల్ల వచ్చే వ్యాధి ఏ పంటకు సంబంధించింది?

జ. చీనీ

8. ట్రిస్టిజ వ్యాధి చీనీ ఫలాల్లో ఏవిధంగా గుర్తించొచ్చు?

జ. మొక్కల ఆకుల్లోని ఈనెలు అలల వలె ఉంటాయి

9. మొక్కల ఆకుల్లో పసుపు, ఆకుపచ్చ రంగు మచ్చలు ఏర్పడటం ఏ వ్యాధి లక్షణం?

జ. మొజాయిక్

10. ఎల్లోకార్క్ వీన్ వైరస్ వ్యాధి లక్షణాలు?

జ. ఆకులపై ఈనెలు ఉబ్బెత్తుగా ఉంటాయి

11. ఏ పరాన్న జీవి ఎల్లోకార్క్ వీన్ వైరస్ వ్యాధిని ఓ చెట్టు నుంచి మరో దానికి విస్తరింపజేస్తుంది?

జ. 'కసీతా'

12. నిమ్మజాతి మొక్కల్లో వచ్చే గజ్జి తెగులు వ్యాధి ఏ బాక్టీరియా వల్ల వస్తుంది?

జ. 'జాంథొమొనాస్ సిట్రి'

13. గజ్జి తెగులు వ్యాధి లక్షణాలు నిమ్మజాతి మొక్కల్లో ఏ విధంగా గుర్తించొచ్చు?

జ. గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి

14. చీడ పురుగులకు కొన్ని ఉదాహరణలు?

జ. ఆకుముడత, సిట్రస్ బటర్ ఫ్లై, పేనుబంక, నల్లిపురుగులు

15. నిమ్మజాతి మొక్కల్లో వచ్చే ఆకుముడత వ్యాధి నివారణకు ఏ మందు చల్లాలి?

జ. 'మోనోక్రోటోఫాస్'

16. ఆకుతినే పురుగును లార్వా దశలోనే నాశనం చేయడానికి ఏ మందు ఉపయోగించాలి?

జ. 'మోనోక్రోటోఫాస్' లేదా మెటసిడ్

17. ద్రాక్ష శాస్త్రీయ నామం?

జ. వైటిస్ వినిఫెర

18. ద్రాక్ష పంటకు వచ్చే కొన్ని వ్యాధుల పేర్లు?

జ. డౌనిమిల్ డ్యూ, వైన్ గర్టిల్ బీటిల్

19. ద్రాక్ష మొక్కల్లో తెలుపు లేదా బూడిద రంగు మృదువైన కేశాలు కనిపించడం ఏ వాధి లక్షణం?

జ. డౌనీ మిల్ డ్యూ

20. ద్రాక్ష మొక్కల్లో వైన్ గర్టిల్ బీటిల్ వ్యాధి ఏ పురుగుల వల్ల వస్తుంది?

జ. పెద్ద కుమ్మరి పురుగులు

21. ద్రాక్ష మొక్కల్లో పెద్ద కుమ్మరి పురుగులు ఏ భాగాన్ని నాశనం చేస్తాయి?

జ. కాండం చుట్టూ ఉంగరంలా ఉండే బెరడును తొలగిస్తాయి

22. కొమ్ము ముట్టె కుమ్మరి పురుగు ఏ మొక్కలో వ్యాధిని కలుగజేస్తుంది?

జ. కొబ్బరి మొక్క

23. కొబ్బరి మొక్కల్లో వచ్చే వ్యాధులు?

జ. రైనోసిరాస్ బీటిల్, వేరు విల్ట్

24. కొబ్బరి మొక్కలకు వచ్చే వేరు విల్ట్ వ్యాధి వేటి వల్ల వస్తుంది?

జ. వైరస్ వల్ల

25. కీటక నాశకాలు, రసాయనాలు అతిగా వాడటం వల్ల శరీరంలో ఏ భాగంపై విష ప్రభావం చూపుతుంది?

జ. నాడీమండలం

26. కీటక నాశకాలు ఉపయోగించకుండా కీటకాలను నియంత్రించడాన్ని ఏమంటారు?

జ. జీవ నియంత్రణ

27. జీవ నియంత్రణ పద్ధతిలో కీటకాలను నియంత్రించడానికి వేటిని ఉపయోగిస్తారు?

జ. బాక్టీరియాలు, శిలీంధ్రాలు

28. మొక్కలకు వ్యాధి రాకుండా చేసే ఉత్తమ పద్ధతి?

జ. మేలు రకపు విత్తనాలు ఉపయోగించడం